క డుపు నిండా చదువుకున్నాడ నారా
యణ. అయితే ఉద్యోగానికి నేచుకోల ంటే
కొత్తేంకాదీరోజుల్లో. తనలాంటి వాళ్లు ల గాది
కాళ్లకు బలపాలు కట్టుకుని, కడుపు సం
క్కానివాళ్ల కాళ్లు కళ్లకద్దుకుంటున్నా, క సపు
గంజినీళ్లకైనా ఆధారం దొరకని మాం గారి
రోజులివి, శ్రోత్రియమైన కుటుంబంలో పు డు.
పితామహులూ, పితృదేవులందరూ పౌరో త్య
వృత్తిలో పరువుగా నాల్గురాళ్లు సంపాయిం కు
ని కాలం దాటేసుకుపోయారు. కుటుం లో
ఒక్కగానొక్క పుత్రుడైన నారాయణకు ల
తో సహా భగవద్గీత, రామాయణం, మ భా
రతం క్షుణ్ణంగా వస్తాయి. కానీ తిమ్మిని మ్మ
చేసి నాలుగు కాసులు దాచుకునే ఉపా ం
మాత్రం నేర్చుకోలేకపోయాడదేం విచిత్ర రా!
ఈ బూటకపు ప్రపంచంలో ఖాళీ చదువ టే
చాల్తుందా మరి!- తెలివితేటలూ అంతకుమ చి
దైవానుగ్రహం కావాలిగదా మరి!

నారాయణకు సహపాఠియే శివరాం. హ
అతని కథ చూడండి! నారాయణలో లేని ై
శివరామానికిచ్చి "పోరా! నీ అదృష్టాన్నా ్
యించుకో"మని సృష్టికర్త అతన్నిలోకం కి
పంపించాడా! అనిపిస్తుంది. ఫక్కున సు క్
ఫైనలైనా పాస్ అవలేదు. ఎగిరి మంత్రి ి
పర్సోనల్ సెక్రటరీ పదవిని గిరవాటేస కు
న్నాడు! "అదెలా" అని అడగకండి. శి
మంతో పరిచయమున్న వాళ్లకదేం వింతక
పన్నాగాలకు బ్రహ్మాంతకుడు. చంచాగిరీతో
వ్వాలనుకుంటే, చాకులాపని చేస్తుంది మెడ
కాకాపట్టితే కార్యమవుతుందనుకున్నప్పు
తనకాలొక్క అంగుళం గూడా వెనుదియ్య

"ఏరా నారాయణా! నువ్విలా యీ
Vacancy బోర్డ్ చుట్టూ ప్రదక్షిణాలు చే
జీవితమంతా రాళ్లపాలు చేసుకుంటావా? ఆ
కనీసం మచ్చుకైనా నామాటలు విని చూస్తావ

"వొరే శివరాం! నీలాంటి దొంక తిరుగుడు వ్యాపారం నావల్లకాదు బాబూ! పస్తున్నా పర్వా లేదు, పరువు పోగొట్టుకుంటే మాత్రం మరు క్షణమే ఉరిదీసుకు చస్తానేమోగాని, సెంటిమెంటు పాపభీతి మానలేను. అసలు న్యాయంగా చదువుకుని, భగవంతుడంటూ ఉన్నాడనే నమ్మకం కలవాళ్లకు ఎప్పుడోప్పుడు మంచి రోజులు రాకపోతాయట్రా?" "ఏడిశావ్! గాలిలో దీపం పెట్టుకుని "దేవుడా నీ మహిమా" అంటే పని సాగుతుందట్రా? మేమంతాజనం గొంతులు కోసే వుద్యోగాలు సంపాదించామనా నీవుద్దేశ్యం? చదువుతోపాటు కాస్త COMMON SENSE, లౌక్యం యికారీతనం లేకపోతేవుద్యోగాలెలా వస్తాయ్, నువ్వే చెప్పు?" నారాయణ నింగివైపు ముఖం తిప్పుకుని ఉదాసీనుడై జవాబిచ్చాడు.

"ఏం చేయ్యనా! వో డజనుసార్లు మీ మంత్రి గారి వివిధ శాఖల్లోకి Applications లు పంపించా, నాకున్న చదువూ చంకా Certificateలన్నీ గుప్పిస్తూ... అదేం ఖర్మమో జవా బొస్తే Interview రాదు... తీరా Interview వచ్చినా ఉద్యోగం సున్నా! ఎన్నోసార్లు మీ మంత్రిగార్ని Personal Interview కోసం ప్రాధేయపడ్డా... సుతరాం కుదర్లా... మధ్యవాళ్ల నిచ్చెన దాటుకోవాలంటే వందల నోట్ల వర్షం కురిపించాలి లంచాలకింద... నేరైన రాజబాట మాని, గందీగల్లీలలో పరుగులు తీస్తూ కడుపుదెరువు సంపాయించుకోడానికి నాకిష్టం లేదు స్మీ".

"ఉస్! ఇంతేనా! సమయమొస్తే మంత్రి గారే నీ దగ్గరకొస్తారోయ్! ఎటూ భగవంతుడంటే నీకు నమ్మకముంది కదూ!"

"నూటికి నూరు శాతం"

"అయితే భగవంతుడి ద్వారానే నీకు ఉద్యోగమిప్పిస్తా చూస్కో- గమ్మున నేచెప్పినట్టు చేస్తావా మరి?"

"ఆ పనేదో నాకు 'తప్పు' అని తోచక పోతే"

"అబ్బాయ్! తప్పొప్పులు మనిషి మనిషికీ మారుతుంటాయిరా... అదే లోకజ్ఞానమంటే, అక్కడ నీ చదువూ చంకా డిగ్రీలేం పనికి రావు. ప్రొద్దున్లేస్తే సాయంత్రందాకా మంత్రి కుర్చీ కాపాడుకోడానికి మా బాస్ గారే ఎన్నెన్ని (మంచిపన్లతోపాటు) అఘాయిత్యాలు చేస్తుంటారో; నీకు చిట్టా చూపిస్తే, నీ గుండెలాగిపోతాయి."

మంచి, చెడు రెండూ Dutyగా చేసుకుపోతూ, సాయంత్రం ఇంటికి రాగానే, బీర్వాలో భార్య బ్రహ్మాండంగా అలంకరించి పెట్టిన తిరుపతి వెంకటేశ్వర స్వామి బొమ్మకూ, మహాలక్ష్మి ఫోటోకూ ముందర గుంజిళ్లు తీసి మరీ ప్రార్థిస్తాడు "భగవాన్! నన్ను క్షమించి, రక్షించమని"-

శివరాం మాటలు పూర్తి కాకుండానే అడ్డు ప్రశ్న వేశాడు నారాయణ.

"ఇంతకూ ఏమిటి నీ Plan? ఎందుకీ సోదంతా ఏకరువు పెడుతున్నావు?"

"నారాయణా! నువ్వు నిజంగా నా స్నేహితుడివైతే నోరు మూసుకుని- నేచెప్పినట్టు చెయ్. మిగతా నీ ఉద్యోగం కూసు నాకు వొదిలై"

భగవద్గీతలో కింకర్తవ్యతా మూఢుడైన పార్థుడికి శ్రీకృష్ణుడి వచనాల్లా, పని చేసిందా జవాబు!

అంతే!

ఇంక కర్తవ్య పాలనే కర్తవ్యం!

* * *

రోడ్డుమీద జనం విరుచుకుపడి గుంపులు గుంపులుగా దర్శనం చేసుకుంటున్నారు మంత్రాలయం వెనకాల గొందిలో! పుణ్యమైన దీపావళి రోజున ఈ సమయంలో టెలిఫోన్‌లైన్ల రిపేరు కోసం రోడ్డు తవ్వుతుంటే 'థళ, థళ' మెరిసే పాలరాతి మహాలక్ష్మి విగ్రహం దొరికిందిద్దరు యువకులకు! గడ్డాలూ, మీసాలూ వాళ్లిద్దరి వాలకం చూస్తే, వాళ్లేనాడో పుణ్యం చేసుకుని తులసీదాస్, సంత్ తుకారాంల కుటుంబాల్లో జన్మించారో అన్నట్టన్పిస్తుంది!

ఇంకేముంది! రోడ్డురిపేర్ పని కూడా మానుకుని, అక్కడే తిష్టవేశారు, వచ్చేపోయే జనానికి అక్షింతలూ, పూలూ, తీర్థప్రసాదాలూ పెద్దాచిన్నా తారతమ్యం లేకుండా అందిస్తూ! దీపావళి రోజుల్లో మహాలక్ష్మి తానే ప్రత్యక్షంగా అవతరించి దర్శనమిస్తుంటే మాటలా మరి!!

వారం తిరగకుండానే ఊళ్లో న్యూస్‌పేపర్లన్నీ మోతమోగిన్నై, అమ్మవారి ఆగమనాన్ని గురించి. దాంతో మంత్రిగారి భార్య పట్టు పట్టింది. "ఇవ్వాళ మనమంతా ఉపవాసముండి, ప్రత్యక్ష మహాలక్ష్మి దర్శనం చేసుకుని తీరాలి. కాదన్నారో ఊరుకునేది లేదు సుమండీ! మీ మంచికే చెబుతున్నా" ముఖ్యమంత్రి గారి మాట కాదనగలరేమో గాని, ముద్దులొలికే భార్యామణి మాటలు కాదనే దమ్ములున్నాయంటారా, మరాయనకు!

"సరే! ఇవ్వాళ సాయంత్రం అమ్మవారి దర్శనం చేసుకున్నాకనే, పిల్లవాళ్లకు టపాకా

# పాప పరిహారం

యలు కాల్చుకోమందాంలె..."

సకుటుంబ సపరివార సమేతంగా రోడ్డు క్కన వెలిసిన ప్రత్యక్షమహాలక్ష్మి దర్శన లభించింది. ఆ ఇరువురు దీక్షాపరులైన యు కుల పాదప్రక్షాళనం చేసుకుని, ఆ తీర్థ ఇంటిల్లిపాది నెత్తిన చల్లుకున్నారు, మంత్రి గారక్కడ ఉన్నంత సేపూ రోడ్డు పక్క ట్రాఫిక్ కూడా ఆపుజేశారు. Security సిబ్బం సెలవు తీసుకునే సమయంలో పొట్లాంలో ప్రసా దం కట్టి మంత్రిగారికి సమర్పించుకున్నా యువకులు..

భోజనాల ముందు ప్రసాద గ్రహణం కోసం పొట్లాం విప్పారు మంత్రిగారు. పొట్లాంలో ప్రసా దంతో పాటు ఎర్రసిరాతో రాసివుంది కాయి తం మీద.

"మీ P.A.కు రాత్రి కలలో కనిపించా వాడికోరిక తీర్చండి మీకు మేలవుతుంది!"

ఆదేకామోను! దేవీ దర్శనం కోసం పి.ఏ. వారం రోజుల సెలవు మీద పోయాడు! అయినా అనుమానం వేసిందమాత్యవరులకు! ఇదేమైనా ఘోటాలా కాదుకదా! చట్టున గుండెపగిలేట్టు భయం వేసింది వెంటనే! నోరు కదలలేదు. తనేం మహాత్ముడు గనకనా, మహాలక్ష్మి వాక్యా లనే ధిక్కరించడానికి! ఎంత మంత్రైనా ఆఖ రుకి తనూ వొక మనిషే కదా! దైనందిన కార్యకలాపాలను దక్షతతో సాధించాలంటే, వొక్కొక్కప్పుడు తనూ పాపాలు చెయ్యక తప్ప టంలేదు! కానివాళ్లను కళ్ళకద్దుకోవడం, అయి నవాళ్లకు అఘాయిత్యాలు జరపడం తన పన్లో పనైపోయింది! అలాంటప్పుడు తనపాపాలన్ని ప్రక్షాళన చేసుకునేందుకు దేవీవాక్యం పాలిం చడమే కర్తవ్యం మరి! పోతే నిజానిజాలు ఆ మహాలక్ష్మి తల్లికే తెలియాలి...

దేవీ దర్శనభాగ్యంతో మంత్రిగారికారోజు అనాలోచితంగా శాంతి నిద్రాప్రాప్తి కలిగిందెన్నో రోజుల తర్వాత.

ఇప్పుడు నారాయణ మంత్రాలయంలో Special Advisor! సాయంత్రం రోడ్డుపక్కన మహా లక్ష్మి స్థాపితమైన చోట, దర్శనార్థం FIAT కార్లో వచ్చే ఇద్దరు యువకులను మీరు అప్పుడప్పుడు చూస్తుంటారేమో!

వాళ్లకు గడ్డాలూ, మీసాలూ ఏమీ లేవు సుమండీ.

గవర్నమెంట్ ఆఫీసర్ల హోదాతో చేతిలో 555 సిగరెట్ల డబ్బా, కళ్లకు French Cooling Glasses వగైరా, వగైరా...

వాళ్లే నారాయణా, శివరాం!

*



పబ్బారి పద్మలక్ష్మి